# సుజాత

## మద్దులూరి రామకృష్ణ

కృష్ణఒడ్డున ఒకప్పుడు ఒక రైతు ఉండేవాడు. పేరు సోమయ్య. ఎంత కష్టపడి పనిచేసినా పొట్టకు మాత్రం జరిగేదే కాని, కానీ డబ్బు కూడ మిగిలేది కాదు. పండిన పంటలో ఎక్కువ భాగం జమీందారుగారియింట్లోకి చేర వెయ్యాల్సి వచ్చేది. అటువంటప్పుడు తగలటమే గాని మిగలటం ఎక్కడ. పాపం సోమయ్యకు పెళ్లి చేసుకోవాలనే ఉబలాటం దినదినాభివృద్ధి పొందుతూఉన్నది. కాని పిల్లనిచ్చేవాళ్లెవరు?

ఓరోజు సోమయ్య విచారంగా పొలం పోతున్నాడు. ఒక గొప్ప చిత్రకారుడు, ఇతణ్ణి చూడ్డం తటస్థించింది. సోమయ్య విచారానికి కారణం వెంటనే గ్రహించాడు. కాగితం, పెన్సిలు తీసుకొన్నాడు. ఐదారునిమిషాలలో ఒక అందమైన అమ్మాయిని కాగితంపై కూర్చోబెట్టాడు. కాగితాన్ని సోమయ్యకు బహుమతిగా యిచ్చేశాడు.

కాగితంపైవున్న అమ్మాయిపై సోమయ్య మనసంతా లగ్నమైపోయింది. పొద్దున్నే పొలానికి వెళ్లేటప్పుడు కాగితంవంక చూచేవాడు. ఒక పెద్ద నిట్టూర్పువిడుస్తూ "ఓ కాగితములోవున్న అమ్మాయీ! నేను పొలంనుంచి తిరిగి వచ్చేటప్పటికి నాకు నీవు బువ్వ వండిపెట్టితే ఎంత బాగుండేది." అనేవాడు.

ఒక సాయంత్రం సోమయ్య యింటికి వస్తున్నాడు. ఇంటికి యింకా ఒక వంద బారలదూరంలోనే ఉన్నాడు. ఇంటికప్పుమీద నుండి పొగ వస్తూన్నది. పొగ వెంబడి కమ్మనివాసనకూడ వస్తూంది.

తలుపుతీశాడు. లోపలికి వెళ్లాడు. పొయ్యిమీద కమ్మని పప్పుపులుసు కాగుతూవున్నది. ప్రక్కనే నేతిపిడత ఆ ప్రక్కనే అరిసెలు. ఇవ్వన్నీ చూచేసరికి సోమయ్య ఆకలి రెండురెట్లు అయింది.

మరుసటిరోజు పైనవున్న కండువా మంచంమీద వేశాడు. కండువానిండా చినుగులు. "నిన్న ఎవ్వరోగాని ఒక అమ్మాయి బువ్వ వండిపెట్టి పుణ్యం కట్టుకొన్నది. ఇవ్వాళ ఈ పైగుడ్డ కుట్టిపెట్టితే ఎంత బాగుంటుంది," అని అనుకుంటూనే బయటకు వెళ్లిపోయాడు.

మళ్ళీ సాయంత్రంపూట ఉద్దేశ్యపూర్వకంగా రెండుగంటలు ముందుగానే యింటికి వచ్చేశాడు. కిటికీలో గుండా లోపలికి చూచాడు.

సోమయ్య ఇల్లు ధగధగలాడిపోతున్నది. ఓ చక్కని అమ్మాయి సోమయ్యకండువాను కుడుతూవున్నది. చిత్రకారుడు యిచ్చిన కాగితం ఆ ప్రక్కనే వున్నదికాని అది వుత్తకాగితమైపోయింది అందులో అమ్మాయి లేదు, గిమ్మాయి లేదు.

తొందరగా తలుపులు తెరుచుకొని లోపలికి పోయాడు ఆఅమ్మాయి కొంగుపట్టుకొని "పిల్లా! పిల్లా! ఎవరు? ఎక్కడనుండి వచ్చావు? నామీద ఎందుకు యింత దయ? నిన్న బువ్వవండిపెట్టిన అమ్మాయివి నీవేనా? ఎంత మంచి అమ్మాయివి" అన్నాడు. సోమయ్యను చూడగానే ఆ అమ్మాయికి ఎక్కడలేని సిగ్గూ వచ్చింది. "బువ్వవండిపెట్టింది నేను కాకపోతే ఇంకెవ్వరూ?" "ఎక్కడ నుండి వచ్చావు" అని మళ్ళీ అడిగాడు. "ఇన్నాళ్ళనుంచి నేను పటంలో వుండగా ఎన్నిసార్లు చూశావు నీవు? ఎక్కడనుండి వచ్చావంటావేం? నువ్వు చూచిన చోటి నుండే వచ్చాను" అన్నది ఆ అమ్మాయి ముసిముసినవ్వులు నవ్వుకుంటూ. "మళ్ళీ పటంలోకి పోతావా?" అంటూ దీనంగా అడిగాడు సోమయ్య.

"పొమ్మంటావా, వద్దంటావా," అని అడిగింది ఆ అమ్మాయి. సోమయ్య బిక్కమొగం వేశాడు. ఆ అమ్మాయికి ఎంతో జాలి కలిగింది. "పోనీలే, దిగులుపడకు. వెళ్ళిపోనులే" అన్నది ఆ అమ్మాయి.

సోమయ్యకు ఏడుకొండలు ఎక్కినంత సంతోషం వచ్చింది. వెంటనే

## నీతి

దూతలూరి జగన్నాథం

అరిచేతిలోని చెండు
క్రిందికి పడవేయుండు
త్వరితగతిని ఆ చెండు
పైకి ఎగురు[illegible]ండు.

మట్టిముద్ద వైరీతిగ
మహిని జారవిడువగ
దిక్కు మొక్కు లేకుండ
అక్కడనే పడియుండు.

మతిమంతుని మతిహీనుని
[illegible]ర్తనంబు లీరెండు.

సోమయ్య ఉత్తకాగితం మడతపెట్టి పెట్టెలో వేసి భద్రంగా తాళం బిగించాడు. ఇక ఆ అమ్మాయి ఎక్కడికి పోతుంది?

సోమయ్య ఆ అమ్మాయి కాపరం చెయ్యటం మొదలుపెట్టారు. రెండుమూడు[illegible]జులైనాక సోమయ్యకు అకస్మాత్తుగా ఒకసందేహం కలిగింది. "పిల్లా! పిల్లా!! నీ పేరేమిటి" అని అడిగాడు. "నాకింతవరకూ ఏ పేరూ లేదు" అన్నది. "ఏదో ఒక పేరుతో పిలవాలిగదా ఎట్లా పిలిచేది. కోడలా! అని పిలచేదా" అన్నాడు. "ఎబ్బెబ్బే!!" అన్నది ఆ అమ్మాయి. కొంతసేపు వాదోపవాదములైన తరువాత ఆ అమ్మాయి "సుజాత" గా మారి కూర్చున్నది.

భార్యా భర్త లిద్దరూ ప్రతి రోజు లేవగానే తూర్పుదిక్కుగా తిరిగి దణ్ణం పెట్టటం, సోమయ్య పొలానికి పోవటం, ఆ అమ్మాయి యింటిపనులు చూడటం మామూలైపోయింది. వీరిద్దరి దాంపత్యం చిలకాగోరింకల దాంపత్యంకంటె మించిపోయింది. చుట్టుప్రక్కలవారందరూ సోమయ్య అదృష్టాన్ని వేయినోళ్ళతో పొగడటం మొదలుపెట్టారు. ఆ వూరిలో క్రొత్తగావచ్చిన కోడళ్ళందరికి ఈ సోమయ్యగారి భార్య నాయకురాలైంది.

ఇల్లు ఎల్లప్పుడూ కళకళలాడేటట్లు వుంచడంలో ఆమెకు మించినవారెవరూ లేరు. చినిగిన గుడ్డ కుట్టుకూడా కనబడకుండా కుట్టుతుంది. ఇంటిపనులన్నీ ఎప్పుడు చేస్తుందో ఎవరికీ తెలియదు. ఎల్లప్పుడూ సీతాకోకచిలుకలాగా అతిఉత్సాహంతో నవ్వుమొగంతో ఆ అమ్మాయి అటూ ఇటూ తిరుగుతూ ఇంటిపనులు చూచుకుంటుంటే ఏదో వంకపెట్టుకొని అమ్మలక్కలు ఎవరో ఒకరు వచ్చేవారు.

ఒకరోజున సుజాత తీరికగా తలుపు ఆనుకొని నిలబడి వీధివంక చూస్తున్నది. ఇద్దరు మనుషులు ఏడుస్తూ గాభరాతిన్న మొఖాలతో ఆ వైపు వస్తున్నారు. వాళ్ళిద్దరూ ఆవూరి రైతులే. అందుచేత సుజాత వాళ్ళను పిలచింది. "కోటయ్యా! మీ రిద్దరు దిగులుగా వున్నారేం? ఇంట్లో ఎవరికైనా బాగా లేదా!" అని అడిగింది "ఏం చెప్పము తల్లీ! ఆ ర్చేవారా తీర్చేవారా. ఒకరికి వళ్లు అమ్ముకున్న తరువాత వాళ్లేమి చెప్పితే అది చెయ్యాలి. లేకపోతే మాట దక్కదు" అన్నాడు కోటయ్య. "అసలుసంగతేమిటో చెప్పవేం" అన్నది సుజాత. "ఏంవుంది. రాజాగారికి ఏరోజుకారోజు కూర చేసుకోటానికి ఒక జత పావురాళ్లు కావాలి. అవి తేకపోతే మా వీపులు బద్దలుకొడతాడు. అడివంతా వెతికాము. ఇవాళ ఎక్కడా దొరకలేదు. ఏమొగంతో రాజాగారి వద్దకు పోదామా అని ఏడుస్తున్నాము" అన్నాడు సుజాతకు చాల జాలివేసింది. "సరే, ఒక నిమిషంపాటుండండి. మీకు నేను సహాయంచేస్తా" నన్నది సుజాత ఒక కాగితం తీసుకొన్నది. ఒక్క నిమిషంలో రెండు కాగితపు పావురాళ్లను తయారుచేసింది. ఇదంతా చూస్తున్న కోటయ్య "ఏం సుజాతమ్మా! మమ్మల్ని చూస్తే నీకు కూడ ఎగతాళయిందే. సోమయ్య పెళ్లాం ఎంతో మంచిదని అందరు చెప్పుకుంటారే. మమ్మల్ని వెక్కిరిస్తావ్రా!" అన్నాడు. ఆ అమ్మాయి జాలిగా వాళ్లవంక చూస్తూ, "తొందరపడతారేం, ఆగండి. ఒక్కసారి మీరు కళ్ళు మూసుకోండి" అన్నది. రైతులిద్దరు కళ్లు మూసుకున్నారు. ఒక్కనిమిషం పాటు కళ్ళు మూసుకున్నారో లేదో "కువ, కువ" మంటూ "గురు, గరు," మంటూ అదేపనిగ శబ్దం వినిపించింది. ఆశ్చర్యపడుతు వాళ్ళిద్దరు కళ్ళు తెరచారు. సుజాత రెండు చేతుల్లోను రెండు పావురాళ్లు ఎంత మంచి చక్కటి పావురాళ్లు ఒక తెల్ల మబ్బుతునక రెండు తునకలై సుజాత చేతుల్లో పావురాళ్ళగా నిలబడ్డయ్యేమో ననిపించింది. "ఇవిగో రెండు పావురాళ్ళు. వీటిని తీసుకొని రాజాగారి కివ్వండి. ఇవి

చైనీస్ కథలు - ఫెంగ్ స్వే ఫెంగ్:

## 6. పాము - తేనెటీగలు

'చిటారుకొమ్మను మిఠాయి పొట్లం' అన్నట్లుగా, అడవి తేనెటీగలు కొన్ని చెట్టుకొమ్మ మీద తేనెపట్టు నిర్మించుకున్నాయి. ఆ చెట్టుమీద అంత సందడి, ఉత్సాహం, ఆనందం ఎన్నడూ లేదు. తేనెటీగలు కొమ్మనుండి కొమ్మకూ, పువ్వునుండి పువ్వుకూ ఎగిరి, ఝుంకారం చేస్తూ, తేనె పోగుచేస్తూ తేనెపట్టు నిర్మిస్తున్నాయి. వాటిరొదతో అడవిలోని నిశ్శబ్ద వాతావరణం పటాపంచలైంది. అడవిలో పర్యటనకు బయలుదేరిన సర్పం ఒకటి తేనెటీగలరొదకు చాలా చిరాకుపడింది:

"ఈ హడావిడి, హంగామా దేనికో తెలియడం లేదు. రాజకీయవేత్త ఒకాయన చెప్పినట్టు, ఎప్పుడూ హడావిడిగా ఉండే దేశాల్లో శాంతి మృగ్యమవుతుంది. అలాంటి దేశాల్లో ఎప్పుడూ యుద్ధాలో, అంతర్యుద్ధాలో సంభవిస్తూనే ఉంటాయి

అదంతా అలాఉంచి, అందరూ సమష్టిగా, కలిసికట్టుగా పని చెయ్యడం ఉందే, చాలా అసభ్యమైనపని. దానివల్ల అరాజకం ప్రబలుతుంది. పౌరులు తిరుగుబాటుదారు లవుతారు; ప్రజలకు ప్రాతినిధ్యంవహించేమనిషి లేకుండా పోతాడు. ఇది నేను సహించ లేను."

ఎక్కడ ఏకాన్త గందరగోళం జరిగినా దాన్ని అణచివేసేపని సర్పం తనమీద తనే పెట్టుకుంది. అందుకని వెంటనే వృక్షశాఖ అధిరోహించి తేనెపట్టు ధ్వంసం చెయ్యాలని సంకల్పించింది.

కాని సర్పం చెట్టు ఎక్కీ ఎక్కగానే తేనెటీగలన్నీ ఒక్కుమ్మడిగా ముట్టడించాయి. ఎంత తొందరగా ఎక్కిందో అంత తొందరగానూ దిగిపోవలసి వచ్చింది. తేనెటీగలు సర్పాన్ని తరిమితరిమి కొట్టడంవల్ల, అది ముళ్ళపొదలలో తల దాచుకోవలసి వచ్చింది. ★

---

మీకు లభించినవిధంమాత్రం ఆయనతో చెప్పబోకండి. మామూలుగానే అడవిలో దొరికినవని, చాల కష్టపడి పట్టుకున్నా"మని మాత్రం చెప్పండి.

రైతుబిడ్డ లిద్దరూ తమ కళ్ళు తామే నమ్మలేదు. ఇద్దరూ ఒక్కసారి చేతులు జాపి పావురాళ్ళు పుచ్చుకున్నారు. ఒక్కగంతువేసి రాజాగారిముందట పడ్డారు. "మహాప్రభో! ఈరోజు భలేపావురాళ్ళు దొరకినవి." రాజుగారికి వాటిని చూడగానే నోరు వూరింది. వెంటనే కూర తయారుచేయించారు. తన జన్మలో ఎప్పుడుకూడా అంత రుచిగలమాంసం తినలేదు. వెంటనే కోటయ్యకోసం కబురుపంపాడు.

కోటయ్య రాగానే రాజుగారు పక్షుల మంత్రి, జంతువుల మంత్రి, ఇరుప్రక్కల నిలబడిఉండగా కోటయ్యను 'పావురాళ్ళు ఎక్కడ తెచ్చావు, ఎట్లా పట్టుకొచ్చావు' అని అడిగారు. పాపం ఆ రైతు కొంతసేపు ఆలోచించి జరిగినసంగతేమో చెప్పాడు. రాజుకు, మంత్రులకు ఎక్కడ లేని సంతోషం వచ్చింది. వెంటనే కబురంపారు సుజాతకు. ప్రతిరోజు రెండుపావురాళ్ళు రాజుగారికి భోజనానికి పంపాలి - ఈ మాటలు విన్న సుజాత తిరిగి రాజుగారికి కబురు పంపింది. ప్రజలమీద యికముందు ఏ క్రొత్తరకమైన పన్నులు వేయనని హామీయిస్తే అట్లాగే పావురాళ్ళను పంపుతానన్నది.

రాజుగారు వెనకా ముందూ ఆలోచించారు. పక్షులమంత్రి, జంతువుల మంత్రి వెంటనే అందుకున్నారు. "వెధవ వాగ్దానాలు... ఏమ్ చేస్తేనేం? ముందు మనపని కానివ్వండి" అన్నారు. రాజుగారు తలవూపారు. ప్రతిరోజు మబ్బుతునకల్లాంటి రెండు పావురాళ్ళు రాజుగారికి కూరగా మారిపోతున్నవి.

ఒకరోజు రాజుగారికి ఆలోచన పుట్టింది. "ఈ పావురాళ్ళను పంపే అమ్మాయి ఎవరు? ఎట్లావుంటుంది?" వెంటనే మంత్రు లిద్దరు ఆలోచనలను ఆచరణలో పెట్టారు.

# హిరణ్మయి

## బాలసాహితిలో కొత్తసీరియల్

ఆంధ్రవారపత్రిక 17-8-55 సంచికనుండి 'బాలసాహితి' శీర్షికలో "హిరణ్మయి" అనే కొత్త సీరియల్ కథ ప్రచురిస్తున్నాము. భారత దేశంపై రెండువేలేండ్లకు పూర్వము గ్రీకు చక్రవర్తి అలెగ్జాండరు చేసిన దండయాత్రను వాతావరణంగా తీసుకుని శ్రీ పాలంకి వెంకటరామచంద్రమూర్తిగారు ఈ పెద్దకథ రచించారు. ఈ కథలోని ఇతివృత్తం ఒక ఇంగ్లీషుకథ ఆధారంగా అల్లబడినది. మా పాఠకులు ఈ సీరియల్ చదివి ఆనందిస్తారని విశ్వసిస్తున్నాము.

—సంపాదకుడు

## ★ సుజాత ★

సాయంత్రం అయ్యేసరికి సుజాత సోమయ్యను ఏదోవిధంగా వొప్పించి రాజుగారి ఎదుటకు వచ్చింది. సోమయ్యకూడ వెంబడే వచ్చాడు.

రాజుగారు ఆ నవమోహనాంగిని చూడగానే పరవశుడయ్యాడు. ఆమె తనకు భార్యగా అయిపోవాలనుకున్నాడు. సుజాత పల్లెటూరి గబ్బిలాయి భర్తని వదలివెయ్యాలని తేల్చివేశాడు. సుజాత కోపంగా "సోమయ్యకంటె నీవు ఏవిధంగా గొప్ప? జన్మలో నీవంటివాడిముఖం గూడ చూడరా"దన్నది.

రాజుగారికి సుజాత చెప్పిన ప్రతిమాట సూదిపోటుగా తగిలింది. అన్నిటికీ మించి సోమయ్య తనకంటె ఎక్కువట. ఇటువంటిమాట ఎట్లా అనగల్గిందో రాజుగారు ఊహించలేకపోయారు. ఏదో సమాధానం చెప్పబోయేటంతలో సుజాత కళ్ళకు కనబడకుండాపోయింది.

వెంటనే రాజుగారు సోమయ్యకు "నీతో రేపు ప్రొద్దున గుర్రము పందెము వేయ సంకల్పించాను. నీవుపందెమునకు రావాలి. మనిద్దరిలో ఎవరు గొప్పో తేల్చుకోవాలి" అని కబురు పంపారు.

సుజాత దిగులుపడినసోమయ్యను వోదార్చి, ధైర్యంచెప్పి "పందెంలోకి రావటానికి వొప్పుకున్నాడు, సోమయ్య" అని రాజుగారికి కబురు పంపింది. రాజుగారు గుఱ్ఱముఎక్కి వచ్చేలోపుగానే సుజాత ఒకకొయ్య గుఱ్ఱాన్ని చేసింది. సోమయ్యను కళ్లు మూసుకోమన్నది. కళ్లు తెరిచేలోగా కొయ్యగుఱ్ఱం కాస్తా పంచకల్యాణిగుఱ్ఱంగా తయారైంది.

పందెం ప్రారంభించారు. రాజుగారిగుఱ్ఱం ముందు పరుగెత్తడం ప్రారంభించింది. రాజుగారు వెనక్కు తిరిగి "అయ్యో! ఇంతేనా గొప్ప - రా - రా -" అంటూ గుఱ్ఱాన్ని దౌడుతీయించటం మొదలుపెట్టాడు. చేరవలసినచోటు కనుచూపుమేరలో నున్నది. ఒక్కక్షణంలో కొయ్యగుఱ్ఱం రాజుగారిగుఱ్ఱం మీదుగా చెంగుమని దూకి గమ్యస్థానాన్ని చేరుకొన్నది. రాజుగారి ముఖం వెలవెలబోయింది.

రెండవరోజు తిరిగి మళ్లా సోమయ్యకు కబురు వచ్చింది. ఈసారి పడవలపందెమట. సోమయ్యకు ఏమీ తోచలేదు. తిరిగి సుజాత పందెం వేయటానికి సోమయ్యను ఒప్పించింది. ఒక్కనిమిషంలో ఒక కాగితపు పడవ తయారు చేసింది. మరునిమిషంలో ఆ పడవ నిజమైన పడవగా తయారైంది. మిగతా పడవలు నీళ్లమీద పోతవి. ఈ కాగితపుపడవ భూమిమీదకూడ నడుస్తుంది.

ఆ మరునాడు ఊరి దరిలోనే వున్న నదిలో పందెం ప్రారంభమైంది. మొదటి మూడునిమిషాలలోనే రాజుగారిపడవ ఎంతో వెనుకబడిపోయింది. పాపం రాజుగారు పడవనడిపే తొందరలో కాలుజారి నీళ్ళలో పడ్డాడు. ఇది చూచిన సోమయ్య పడవను వెనక్కు మళ్ళించి అతికష్టంమీద రాజుగారిని ఒడ్డుకు చేర్పించాడు. రాజభటులు సోమయ్యను పట్టుకున్నారు. రాజుగారు గద్దించి అడి

(49 వ పేజీ చూడండి)

# ★ సుజాత ★

(46-వ పేజీ తరువాయి)

గాడు - "ఎంతో ఖరీదైన నా గుడ్డలు పాడైపోయినవి. వీటిని సాయంత్రానికల్లా క్రొత్తవిగా చేసి యివ్వాలి - లేకపోతే నీతల మెడ మీద వుండదు," అన్నాడు ధ్వారాజు గారు.

వెంటనే సోమయ్య సుజాత దగ్గరకు పరుగెత్తాడు. సంగతంతా విన్నతరువాత ఆమె రాజుగారి దుస్తుల్ని పరిశీలించింది. వాటిమీద రకరకాల పక్షుల బొమ్మ లున్నవి. వెంటనే కాసినికాగితాలు తీసుకొని వచ్చి సోమయ్యను పక్షులుగా కత్తిరించ మన్నది. ఒక్కనిమిషంలో కాగితపు పక్షులు పక్షులుగా మారిపోయినవి. సుజాత ఒక పక్షిని తీసుకొని ముద్దుపెట్టుకొని "మీరందరూ ఆకాశానికి ఎగిరి, మాకు కావలసిన యీకలు రాల్చండి," అన్నది. పక్షులన్నీ పైకి ఎగిరిపోయినవి. ఒక్కక్షణంలో సోమయ్య యింటి చుట్టూ రకరకాల పక్షుల ఈకలు కుప్పలుకుప్పలుగా రాలి వున్నాయి. ఆ యీకలతో సుజాత చక్కని దుస్తులు తయారుచేసి సోమయ్యకు యిచ్చింది. సోమయ్య వెంటనే రాజుగారిదగ్గరకు పరుగెత్తుకుపోయాడు. ఆ దుస్తులు చూడగానే రాజుగారు ఆశ్చర్యపడి "ఈ దుస్తులను ఎట్లా తయారుచేస్తారో చూస్తేగాని నమ్మ"నన్నాడు. సుజాతకి కబురు వెళ్ళింది. రాజుగారి సభలోకి వచ్చి రాగానే రాజుగారిని చూచి 'ఎందుకు పిలిపించా'వన్నది. ప్రక్కకు చూచింది. పాపం సోమయ్యను రాజభటులు అరదండాలు వేసి స్తంభానికి కట్టివుంచారు. సుజాత కోపంపట్టలేక "ఓ రాజా! ఇతరులు కష్టపడి సంపాదిస్తే భోగభాగ్యాలు అనుభవించావు. నీవుకూడ కష్టపడి పనిచేసి నీ తిండి నీవు సంపాదించుకొంటే బీదవాళ్ళ కష్టాలు తెలుసుకోగలుగుతావు" రాజుగారు హుంకరించారు. సుజాత వెనుక వైపు చూచి తల వూపింది. ఒక సన్నటి నీటి ప్రవాహం లోపలికి వచ్చింది. ఆ ప్రవాహం ఇంతై, అంతై, రాజుగారి సభను, వస్తువులను, భవనాన్ని మొత్తాన్ని ముంచివేసింది. ఒక పెద్ద మహాసముద్రం అక్కడ పుట్టుకొచ్చింది. ఆ సముద్రంలో రెండు పడవలు తేలియాడుతూ ఉన్నవి. ముందున్న పూల పడవలో ఇద్దరుమాత్రమే ఉన్నారు! ఎవరు వాళ్ళు! సుజాత, సోమయ్య! రెండో పడవలో కష్టపడి పనిచేసే ప్రజలందరూ సంతోషంతో తేలిపోతున్నారు.

—(చైనా జానపద కథ ఆధారం)

---

'అయితే నీకు ఐదువందలిచ్చినా ఇలాంటిదానికి ఒప్పుకోవన్నమాట! దీన్నిబట్టి నీ ఖరీదు ఐదు వందల కంటే కూడా ఎక్కువన్నమాట అలాంటప్పుడు ఐదు వందలు నీదగ్గరుండగా నాదగ్గరికొచ్చి పాతిక రూపాయిలు అప్పు అడుగుతున్నావంటే నాకు నవ్వుగావుంది," అన్నాడు. దీంతో సీతయ్యకు చాలా సిగ్గేసింది!

నోట్లో నాలుక వుంది గనుక-మంచి మాటలు చెప్పడం నేర్చుకోమనీ, బలమైన రెండు చేతులున్నాయి గనుక-వాటితో పనీపాటలు చేసిపొట్టపోసుకోమనీ, ఈవూరు గాకపోతే మరో వూరు వెళ్లడానికి కాళ్లు వున్నాయి గనుక ఎలాంటి ఇబ్బంది లేకుండానే శ్రమించవచ్చుననీ రామయ్య సీతయ్యకు చెప్పాడు!

ఆతరువాత సీతయ్య ఆ ఊళ్లోనే కన్పించలేదు! ఏదో పొరుగూరు వెళ్ళి పనీపాటలుచేసుకుంటూ పొట్ట బోసుకుంటూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నాడని తెలిసింది. ★


పంచతంత్రం

బొమ్మల కథల పుస్తకం

మొదటి భాగం

(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల: రూ. 1-80

ఆంధ్రగ్రంథమాల, మదరాసు-1.





G.P.I